క్లుప్తంగా

22న ఉచిత మెగా వైద్య శిబిరం

కాచిగూడ: మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో శ్రీకర ఆసుపత్రి సహకారంతో ఈనెల 22న శుక్రవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మ్యాడం అంజయ్యహాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్ ప్రకటించారు. ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ, కార్డియాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. వివరాలకు 7337339671, 9603708087.

వచ్చే నెల 25న అలాయ్‌- బలాయ్‌



సమావేశంలో బండారు దత్తాత్రేయ, చింతల రాంచంద్రారెడ్డి తదితరులు

ముషీరాబాద్: హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అలాయ్‌-బలాయ్ కార్యక్రమాన్ని అక్టోబర్ 25న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. అలాయ్‌-బలాయ్ ఫౌండేషన్ సమావేశం రాంనగర్‌లో చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు ట్రస్ట్ మెంబర్లు జనార్దన్‌రెడ్డి, ఆర్.ప్రదీప్‌కుమార్, డాక్టర్ ఎం.సత్యంయాదవ్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు, శ్యామ్‌సుందర్‌గౌడ్, డాక్టర్ ఆవుల రాంచందర్, కట్ట మల్లేష్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులపై నిర్బంధాన్ని ఆపాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం చేస్తున్న నిర్బంధాన్ని తక్షణమే ఆపాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధికంగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు కరుణకుమారితో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: యువతకు ఉపాధి కల్పించే దిశగా డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం స్ఫూర్తిదాయకమని బీజేపీ నాయకురాలు బండారి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని ఎలైట్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రంలో కేశవ స్మృతి సంవర్ధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ మూడో బ్యాచ్ ప్రారంభమైంది.

వైభవంగా గణనాథుడికి పూజలు

అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా వివిధ గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లు, వీధులు, అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు, బస్తీలు విద్యుత్ కాంతులు, పచ్చతోరణాలతో ఆకట్టుకున్నాయి. పలుచోట్ల అన్నదానం నిర్వహించగా.. ప్రజా ప్రతినిధులు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

– ముషీరాబాద్ / అంబర్‌పేట్ జోన్ బృందం



లింగంపల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్



ఎమ్మెల్యే ముఠాగోపాల్, చైర్మన్, ఈడీలు



ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శంకర్



కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్



బురుజుగల్లీలో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి



మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు



మహాత్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బీజేపీనేత నైషధం సత్యనారాయణమూర్తి



గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



బర్కత్‌పుర బీజేపీ నగర కార్యాలయంలో..

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కాచిగూడ/ముషీరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 21న గురువారం చలో ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలంగాణ మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరుతూ.. మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం జన్ను కనకరాజ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరచారన్నారు. ఇప్పటి దాకా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించలేదన్నారు. వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మల్లేష్‌మాదిగ, రాజు మాదిగ, ఎం.కృష్ణమూర్తి, ఎల్.రాజు, శ్రీనివాస్, శ్యామ్‌కుమార్, బాబురావు, శ్రీకాంత్, యాకయ్య, నరేష్, బాలమల్లు, సీహెచ్ శ్రవణ్, సంతోష్, ఎంఎంఎస్ లక్ష్మి తదితరులున్నారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కనకరాజ్‌మాదిగ

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి తారిఖ్ అన్వర్

కాచిగూడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వివరించి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ ప్రధానకార్యదర్శి, కేంద్ర మాజీ మంత్రి తారిఖ్ అన్వర్ పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్ నెహ్రూనగర్, సుందర్‌నగర్, కృష్ణానగర్‌లో పార్టీ కార్యకర్తలు, నేతలతో కలిసి ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుందర్‌నగర్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరాచక పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పథకాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ముషీరాబాద్: బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పాలక మండలి ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాప్ దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి అధ్యక్షులు బెల్లాప్ దుర్గారావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కీర్తి యుగెందర్ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ చైతన్య దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. బీసీ కమిషన్ చైర్మన్ ద్వారా కులగణన జరగాలని, బీసీ కమిషన్‌లో ఏబీసీడీలుగా సభ్యులను నియమించాలని కోరారు. స్థానిక సంస్థల్లో బీసీలను ఏబీసీడీలుగా వర్గీకరించి జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో స్థానం కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు రాజకీయాల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రి తరహాలోనే 33 జిల్లాల్లో అత్యాధునిక వైద్య పరికరాలతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించాలన్నారు. అధికార ప్రతినిధి భాస్కరుడు, పూర్ణచందర్‌రాజు, వసంతరాయలు, వెంకటరాయలు, షేక్‌సయ్యద్‌బాషా, రాకేష్, రేణుక, వేలాద్రి, శ్రీకాంత్, అశ్విన్, రాజు, శ్రీకాంత్ తదితరులున్నారు.



బీసీ రాజకీయ చైతన్య దీక్షలో పాల్గొన్న నాయకులు

బీసీ కోటా లేకుండా మహిళా బిల్లు ఆమోదం సరికాదు



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్

ముషీరాబాద్: పార్లమెంటులో ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ వాటా, కోటా లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించకూడదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 73 ఏళ్ల క్రితం రిజర్వేషన్‌లకు రాజ్యాంగం అవకాశం కల్పిస్తే బీసీ రిజర్వేషన్‌లను తొక్కిపెట్టారని విమర్శించారు. ఈ నెల 21న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నామని ఈ ఉద్యమాన్ని విస్తరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీసీ వ్యతిరేక వైఖరిని ఎండగడతామన్నారు. వేముల రామకృష్ణ తదితరులున్నారు.

కాచిగూడ: చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టడం స్వాగతించదగినదని, అయితే మహిళా బిల్లులో ఓబీసీ మహిళల కోట లేకుంటే అన్యాయమే అవుతుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. మంగళవారం జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామితో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశంలో 75కోట్ల జనాభా కలిగిన బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఏమైందని ప్రశ్నించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన మహిళాబిల్లులో బీసీ మహిళలకు వాటా ఎంతో తేల్చాలని కోరారు. చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మహిళా రిజర్వేషన్లు అన్ని వర్గాల మహిళలకు ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పించేలా ఉండాలన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్ల ప్రస్తావన బిల్లులో లేకపోవడం సమంజసం కాదన్నారు. పవిత్ర ముదిరాజ్, డాక్టర్ సుచిత్ర సింధూజ, రమా, సుల్తానా బేగం, తదితరులున్నారు.

డీఎస్సీ పరీక్షలను వాయిదావేయాలని వినతి

కాచిగూడ: డీఎస్సీ పరీక్షలను మరో 4 నెలలు వాయిదా వేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ అన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం మంగళవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూపు-3, గ్రూపు-2 పరీక్షల తేదీలు నవంబర్ నెలలో ఉండటం, గత ఆరు నెలల క్రితం నోటిఫికేషన్ జారీ చేసిన హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, డీఏఓ పరీక్షల తేదీని ఇప్పటివరకు ప్రకటించకపోవడంతో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలన్నారు. ఇటీవల ప్రకటించిన 5,089 టీచర్ పోస్టుల ప్రకటనను వెంటనే విరమింపజేసి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన 13,086 టీచర్ పోస్టులతో పాటు ఇటీవల బదిలీలతో ఏర్పడిన 9,979 ఖాళీలను జతచేసి పూర్తి స్థాయిలో 23,065 పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్ష కోసం అప్లికేషన్ గడువు ముగిసిన తర్వాత 4నెలల సమయాన్ని సన్నద్ధత కోసం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష విధానాన్ని ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కోరారు.



మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న మేకపోతుల వెంకటరమణ


సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. 2023-24 బడ్జెట్‌లో ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి నామమాత్రంగా రూ.30 కోట్లు కేటాయించి ఆరు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని, వెంటనే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 22న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనర్సయ్య, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ కృష్ణస్వామి తదితరులున్నారు.

ఘనంగా వీరశైవ శ్రావణమాస ముగింపు దీక్ష

ముషీరాబాద్: వీరశైవ సమాజం ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు దీక్ష సమారాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజనేయ స్వామి జగద్గురువును మంగళవారం ముషీరాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు పల్లకిలో ఊరేగించారు. ఈ ఊరేగింపులో ప్రజలు స్వామివారికి స్వాగతం పలుకుతూ.. ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎండ్ల హరిబాబుయాదవ్, వీరశైవ సమాజం సికింద్రాబాద్ అధ్యక్షులు వీరమల్లేష్, సంఘం యువ నాయకుడు రామేశ్వర్‌గౌడ్‌లు హాజరై పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. వీరశైవ సంఘం నాయకులు వీరేందర్, కళ్యాణ్, శివకుమార్, వీరేశం, ప్రేమ్‌రాజ్ తదితరులున్నారు.



నిరంజనేయ స్వామిని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం



'దివ్యాంగులపై వివక్ష'

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులపై వివక్ష చూపిస్తుందని అందుకే అన్ని వర్గాల వారికి పెన్షన్‌లను పెంచుతామని చెప్పి దివ్యాంగుల ప్రస్తావన తీసుకురాకపోవడం బాధాకరమని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ విమర్శించారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మొన్న జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సదస్సులో వృద్ధులకు పెన్షన్‌ను రూ.2వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని దివ్యాంగులకు ఎలాంటి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తమ మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు రూ. 8 వేల పెన్షన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



శివసేన నాయకులు సుదర్శన్

కాచిగూడ: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కాచిగూడలో జరిగిన గోసేవా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో గోరక్షణ బిల్లును పెట్టి బిల్లు పాస్ చేయాలన్నారు. గోవులు, గోసంరక్షకులను కేంద్రం మోసం చేస్తోందని, ప్రభుత్వం తమకు నచ్చిన చట్టాలను పార్లమెంట్‌లో పెట్టి అమలు చేస్తుందేతప్పా.. గోవుల రక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. భవిష్యత్తులో గోవులే లేకుండాపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

దేశంలో మహిళలదే కీలకపాత్ర

ముషీరాబాద్: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడంపై ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో మహిళలు సంబరాలు నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్‌ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ మహిళలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లతో దేశ నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర కానుందన్నారు. ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు శోభ, పార్టీ నాయకులు మేరీ, పద్మ, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సోమన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, సదా, ప్రశాంత్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులున్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకం ..

చిక్కడపల్లి: మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడం చరిత్రాత్మక నిర్ణయమని బీజేపీ మహిళా మోర్చా మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కొలను పద్మజ పేర్కొన్నారు. మంగళవారం చిక్కడపల్లిలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళల పక్షాన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రివర్గానికి, బీజేపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బిల్లుకు కేబినెట్ ఆమోదంపై సైకాలజిస్టుల హర్షం..

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడం పట్ల సైకాలజిస్టులు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, సరోజిని, కృష్ణవేణి, డాక్టర్ గీత హర్షం ప్రకటించారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీకేర్‌లో వారు మాట్లాడుతూ.. రాజకీయంగా కూడా మహిళలు ఎదగడానికి ఇది చక్కటి అవకాశమన్నారు. శ్రీలత, ఉష, సుజాత, పూర్ణ, జ్యోతి, సురేఖ, కల్పన, స్వరూపరాణి, క్యారోలిన్ తదితరులున్నారు.

ఆమోదంపై హర్షం ..

కాచిగూడ: మహిళా బిల్లుతో దేశంలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు కె.గీతామూర్తి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం పట్ల కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాచిగూడ, నింబోలిఅడ్డలో మహిళలతో కలిసి స్వీట్స్ పంచి వేడుకలు జరుపుకున్నారు. దశరత లక్ష్మీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద టపాసులను పేల్చి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో రేణుక, అరుణ, రుక్మిణి, మంజుల రెడ్డి, తులసి, నలిని, సత్యవతి, లలిత, వసంత, శివాణి, పద్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు స్వీట్లు తినిపిస్తున్న ముఠా జైసింహ

ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది



హామీపత్రాలను విడుదల చేస్తున్న ప్రణతి షిండే, అంజన్‌కుమార్ తదితరులు



సోలాపూర్ ఎమ్మెల్యే ప్రణతిషిండేతో సంగిశెట్టి జగదీష్

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆ పార్టీ మహారాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితురాలు, ఎమ్మెల్యే ప్రణతి షిండే అన్నారు. మంగళవారం కవాడిగూడలో గడపగడపకు సోనియాగాంధీ ఇచ్చిన హామీలను ఆమె ప్రచారం చేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ బీజేపీకి బీటీమ్‌గా వ్యవహరిస్తుందన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ విజ్ఞప్తి మేరకు కవాడిగూడలో గడపగడపకు వెళ్లి ఆమె కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణతి షిండే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధిని వివరించిన తరువాతే మహారాష్ట్రలో రాజకీయం చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారంతా అభ్యర్థులుగా భావించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ నగర నాయకులు లక్ష్మణ్, ఏబ్లాక్ అధ్యక్షుడు వీ.డీ కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు పోతురాజు భాస్కర్, నాయకులు ప్రభాకర్, శేఖర్, చందర్, మల్లేష్‌యాదవ్, కృష్ణ, రాము, సత్తన్న, వెంకట్, మధు తదితరులున్నారు.

తెలంగాణలో విజయం తథ్యం..

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోష్ చూస్తుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అనిపిస్తుందని సిడబ్ల్యూసీ మెంబర్, మహారాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సోలాపూర్ ఎమ్మెల్యే ప్రణతిషిండే అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఆమె ముషీరాబాద్ నియోజకవర్గంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్‌తో కలిసి రాంనగర్‌లోని ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్‌లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. రాంనగర్‌లో ఏడు సార్లు ఎంపీగా పనిచేసిన నంది ఎల్లయ్య కుటుంబాన్ని కలిశారు. సీనియర్ నాయకులు జీ.కే.కేశవ్, ఎస్.అంజిరెడ్డి, సమద్, దినేష్, జీ.ఎస్.చారి, రమేష్, ఖరీం, తేజాగౌడ్, అంజయ్యగౌడ్ తదితరులున్నారు.

NOTICE
IN THE COURT OF THE PRL DISTRICT JUDGE, R R DISTRICT, AT :: L.B. NAGAR
LA.O.P. No.973 OF 2011

Between:
M Omprakash & Others ...Claimants
And
Spl Deputy Collector LAO ...Referring Officer
To
1. B.Manjula W/o Raghavender Rao Through A.Narsimha Reddy Advocate, Flat No.402, Kranthi Towers, H.No.3-4-489/1, Barkatpura, Hyderabad-27 ....Claimant No.2
2. P.Mukesh S/oRam Swamy, Flat No. 1491, IV Block, Janapriya Apartment, Bakaram, Musheerabad, Hyderabad-80 ...Claimant No.9

Please take notice that, the above Referring officer referred the above op under section 18 of LA Act.in sy.no.18 admeasuring 2183 sq.yards of Roshanuddowala village Balapur R.R.District . You are therefore require to appear in person or through an Advocate in the above op on 3.10.2023 before the said Court at about 10-30 A.M., failing which the matter would be heard and decided exparte in your absence.

//BY ORDER OF THE COURT\\
G. Rajeshwar Rao, Government Pleader
Flat No.204, Gokul Enclave, Opp. Govt. Jr. College, Main Road, Kukatpally, Hyderabad-500072
Ph: 9848419297, 9989525927 email: rajeshwaraogadv@gmail.com

రిజిస్ట్రేషన్ ప్రకటన, వీలునామా నోటీసు, విల్లు ఎంక్వైరీ నోటీసు నెం. P503/2023

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సీతమ్మధార మండలం, విశాఖపట్నం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో [illegible] కుమారుడు లేటు [illegible] వెంకట సూర్యనారాయణ ప్రసాదరావు గారికి చెందిన స్థిరాస్తి హైదరాబాదు, గగన్ మహల్ ఏరియా, సర్వే నెం. 169, ముషీరాబాద్, అశోక్ నగర్‌లోని గల అశోక అర్కేడ్ అపార్టుమెంటుకు చెందిన డోరు నెం. 1-10-48/A, ఫ్లాట్ నెం. 107, [illegible] 1/3 వాటా గల ఆస్తిని [illegible] కుమారుడు అయిన ఎస్.వి.ఎస్. [illegible] తన భార్య అయిన ఎస్. మీనాక్షి తదనంతరం [illegible] వీలునామా తేది. 22-12-2022న వ్రాయించుకున్నారు. శ్రీ ఎస్.ప్రసాదరావు గారు తేది. 14-05-2023న కాలం చేసినారు.

తేది. 22-12-2022 నాడు వ్రాసిన వీలునామాను [illegible] ఎస్.వి.ఎస్. ప్రసాదరావు గారి భార్య ఎస్. మీనాక్షి తేది. 05-08-2023 నాడు సబ్ రిజిస్ట్రారు, విశాఖపట్నం వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తు దాఖలు చేసియున్నారు.

సదరు వీలునామా శుద్ధత గురించి ఈ కార్యాలయమునందు తేది 05-10-2023న ఉదయం 11.00 గంటలకు విచారణ జరుపబడును. వీలునామా విషయమై అభ్యంతరములు గల వారు [illegible] స్వయముగా గాని, క్రమమైన ఏజెంటు ద్వారా గాని 15 రోజులు ముందుగా సబ్ రిజిస్ట్రారు, విశాఖపట్నం వారి కార్యాలయమునకు వచ్చి [illegible] సమర్పించుకోవచ్చును. సం/- [illegible], సబ్ రిజిస్ట్రారు, విశాఖపట్నం